తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
17 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

వ్యవసాయ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

ఎలిగేడు,నవంబర్ 16(జనంసాక్షి) :
వ్యసనాలకు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఒక ముఠాగా ఏర్పడ్డారు. పసుపు రంగు బజాజ్ మాక్సిమా ట్రాలీ ఆటోలో ఎలిగేడు,జూలపల్లి మండలాలలో కాలువ వెంట రోడ్డు పక్కన రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో దొంగత నాలకు పాల్పడేవారు. సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పొలాల కాలువల వద్ద మోటార్లు, దుకాణాల వద్ద ఉండే ఇనుప సామాన్లు దొంగలిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను ఎలిగేడు పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ముఠా దొంగలించిన సొత్తుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు రేవల్లి శివాజీ(25) మనుపాటి వెంకటి(36)కుర్ర శశికాంత్ వయసు(24), ఈనెల ఏడవ తేదీన ముప్పిరితోట గ్రామం మార్గమధ్యంలో ఒక 5 హ్పజూ మోటర్ దొంగతనం, ఈనెల 8వ తేదీన ఎలిగేడు గ్రామంలో రోహిణి చికెన్ సెంటర్ సమీపంలోని వెల్డింగ్ దుకాణం లో జరిగిన దొంగతనం,



ఈనెల 14వ తేదీన శివపల్లి గ్రామ శివారులో 5 హ్పజూ మోటర్ దొంగతనానికి సంబంధించిన రెండు 5 హెచ్పి మోటర్లు 3.5 క్వింటాళ్ల ఇనుప సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సుల్తానాబాద్ సీఐ తెలిపారు. పై దొంగలను పట్టుకోవడం లో కృషి చేసిన ఎలిగేడు ఎస్సై మధుకర్,జూలపల్లి ఎస్సై మల్లేష్,పొత్కపల్లి ఎస్సై సనాత్ రెడ్డి,ఎలిగేడు కానిస్టేబుల్ అశోక్ మరియు ఇతర సిబ్బందిని సిఐ రంజిత్ రావు అభినందించారు.

కేకే క్యాపిటల్ అధినేత కుమార్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గ పరిధి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అక్షర విద్యాసంస్థలు స్థాపించిన కోట కుమార్ జన్మదిన వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కేకే క్యాపిటల్,అక్షర గోల్డ్, డైమండ్స్ అధినేత కోట కుమార్ జన్మదినం సందర్భంగా అమ్మ పరివార్‌లో అత్యంత ఆప్తమిత్రుడు, 38వ డివిజన్ కార్పొరేటర్, రామగుండం ప్రచార కమిటీ చైర్మన్ నెలికంటి రాము గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ మైదానంలో నిరాశ్రయులైన అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అనంతర నెలికంటి రాము మాట్లాడుతూ గోదావరిఖనిలో అక్షర విద్యాసంస్థలు నెలకొల్పి అనేక విద్యా సేవలందించి, రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి, ప్రపంచ దేశాలలో వ్యాపారం చేస్తూ, తెలంగాణ కళాకారులను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన గొప్ప వ్యక్తి కోట కుమార్ అన్నారు. అలాగే రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్, ఆయన సతీమణి మనాలి ఠాగూర్ ఆశీర్వాదాలు ఎల్లవేళ లా కోటకుమార్ పైన ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోట రాజు, కాంగ్రెస్ మహిళ నాయకు రాలు స్వప్న, అయ్యప్ప సేవకుడు ప్రముఖ రిపోర్టర్ దినేష్, డివిజన్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు, పవన్, ఈసారపు రాకేష్, మిరిమిడి రాకేష్, కపిల్ రాకేష్, నేరెళ్ల రాజ్‌కుమార్, బొంత వెంకటేష్, వినయ్ పాల్గొన్నారు.

ఏఈల నిర్లక్ష్యం కాంట్రాక్టర్లకు శాపంగా మారింది

✸ అధికారుల అలసత్వంతో అభివృద్ధి పనులకు ఆటంకం ✸ కాంట్రాక్టర్లపై ఆర్థిక భారం
✸ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఈలపై కఠిన చర్యలు తీసుకోవాలి పలువురు కాంట్రాక్టర్ల డిమాండ్

సుల్తానాబాద్, 16(జనంసాక్షి) :
విద్యుత్ శాఖలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో కాంట్రాక్టర్లు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు తదితర అభివృద్ధి పనులను చేపడుతుంటే, క్షేత్రస్థాయిలో కొందరు అసిస్టెంట్ ఇంజనీర్ల ఏ,ఈ నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా ఆ పనులు తీవ్ర జాప్యానికి గురవుతున్నాయని పలువురు విద్యుత్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లది,కానీ పనులు ముందుకు సాగకుండా అడ్డుపడుతున్నది అధికారుల నిర్లక్ష్యం, అన్న పరిస్థితి నెలకొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టర్లు వర్క్ ఆర్డర్లు తీసుకొని పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అవసరమైన మెటీరియల్‌ను సరైన సమయంలో డ్రా చేసి అందించకపోవడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించకపోవడం, సైట్ సమస్యలపై తగిన శ్రద్ధ చూపకపోవడం వంటి కారణాలతో పనులు నెలల తరబడి నిలిచిపోతున్నాయి. దీనివల్ల కాంట్రాక్టర్ల పెట్టుబడులు వృథా కావడమే కాకుండా, కార్మికుల ఖర్చులు, వాహనాల అద్దెలు, వడ్డీలు తదితర ఆర్థిక భారాలు పెరిగిపోతున్నాయ న్నారు. ఇదే కాకుండా, సబ్‌స్టేషన్లు లేదా విద్యుత్ లైన్లు పూర్తిచేసి ఛార్జింగ్ చేసిన తర్వాత కూడా సంబంధిత ఏ,ఈలు బిల్లుల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా బిల్లులను సమర్పించడంలో జాప్యం చేయడం, పూర్తయిన పనులకు ఫైనల్ డివియేషన్ ప్రపోజల్స్ సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపకపోవడం, ఫైనల్



బిల్లుల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగి స్తోందన్నారు.ఒకవైపు పనులు పూర్తి చేయాలనే ఒత్తిడి,మరోవైపు చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బం దులు,ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు బ్యాంకు అప్పులకు వడ్డీలు చెల్లించ లేక, కార్మికులకు వేతనాలు ఇవ్వలేక, తదుపరి పనులు చేపట్టలేని దుస్థితిని ఎదు ర్కొంటున్నామన్నారు. కాంట్రాక్టర్లు పనులు చేయడంలో ఆలస్యం చేస్తే శాఖాపరమైన చర్యలు,జరిమానాలు ఉంటాయని,మరి విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించి పనుల జాప్యానికి, బిల్లుల నిలు పుదలకు కారణమవుతున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తు న్నారు. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, కాంట్రాక్టర్లను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఏఈల పనితీరుపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే వారిని సంబంధిత విధుల నుంచి తొలగించి సమర్థవంతమైన అధికారులను నియమించాలని పలువురు కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.కాంట్రాక్టర్ల కష్టాన్ని గుర్తించాలని, వారి పెట్టుబడులకు గౌరవం ఇవ్వాలని,అధికారుల నిర్లక్ష్యానికి అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖ అభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వాములుగా ఉన్నప్పుడు, వారికి సహకరించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని,పనుల పురోగతి, మెటీరియల్ సరఫరా,అభ్యంతరాల పరిష్కారం,బిల్లుల చెల్లింపుల్లో జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని కాంట్రాక్టర్ల సంఘం డిమాండ్ చేశారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

‘ జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

‘ జర్మనీ, జపాన్, అమెరికా,దుబాయ్ సహా పలు దేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు

పెద్దపల్లి,నవంబర్ 16(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.జిల్లా ఉపాధి కార్యాలయం, టామ్‌కామ్ సంస్థ సమన్వయంతో ఈ నెల 20వ తేదీన పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి)లోని జిల్లా ఉపాధి కార్యాలయం, గది నంబర్ 233లో విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మేళా ద్వారా జర్మనీ, ఆస్ట్రియా,బల్గాండ్, సౌదీ అరేబియా, మారిషస్, ఖతార్,ఇజ్రాయెల్, దుబాయ్, మలేషియా, అమెరికా, ఫిజీ, జపాన్ తదితర దేశాల్లో వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలకు అర్హులైన అభ్యర్థుల వివరాలను నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.విదేశాల్లో రిజిస్టర్డ్ నర్సులు, ఫిజియోథెరపిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు,హోమ్ కేర్ నర్సులు, కేర్ గివర్లు, అసిస్టెంట్ నర్సులు,డ్రైవర్లు, స్టీల్ ఫిక్సర్లు, వెల్డర్లు, టైల్స్ మేసన్లు, షట్టరింగ్ కార్పెంటర్లు,స్కాఫోల్డింగ్ కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్లు తదితర ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగాలను బట్టి బీఎస్సీ నర్సింగ్, జీఎనఎం, ఏఎనఎం, నర్సింగ్ డిప్లొమా, బీపీటీ, డీపీటీ, ఎం.పీ.టీ, ఐటీఐ,



డిప్లొమా, ఇంటర్మీడియట్, పదో తరగతి తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని వివరించారు. కొన్ని ఉద్యోగాలకు సంబంధిత అనుభవం, నర్సింగ్ లైసెన్స్, ఐ ఈ ఎల్ టి ఎస్ లేదా(ఓ ఇ టి)అర్హతలు కూడా అవసరమవుతాయని పేర్కొన్నారు.కావున విదేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఆసక్తి కలిగి,సంబంధిత విద్యార్హతలు ఉన్న పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నవంబర్ 20న నిర్వహించే రిజిస్ట్రేషన్ మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు,ఆధార్ కార్డు మరియు ఇతర సంబంధిత పత్రాలతో హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం 080 3552 4946, 8985336947, 8121262441 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.

నిజామాబాద్‌లో దారుణం

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను కడతేర్చిన భార్య, ప్రియుడు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనంసాక్షి:
నిజామాబాద్ నగరంలోని ఖోజా కాలనీలో సంచలనం సృష్టించిన హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. అక్రమ సంబంధానికి అడ్డుగా మారాడన్న ఒకే ఒక్క కారణంతో భర్తను కడతేర్చిన భార్య, ఆమె ప్రియుడి ఉదంతం ఇది. ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి నిందితులిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..
ఖోజా కాలనీకి చెందిన సజ్జాద్ ఖాన్ భార్య ఫర్హానా బేగం అదే ప్రాంతంలోని ఇస్లాంపురాకు చెందిన మేస్త్రీ పని చేసే షేక్ మన్సూర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయంపై భర్త సజ్జాద్ ఖాన్‌కు పలుమార్లు అనుమానం వచ్చి, వారిద్దరి మధ్య గొడవలు జరిగాయి. తమ అక్రమ సంబంధానికి భర్త సజ్జాద్ ఖాన్ ఎప్పటికీ అడ్డుగా మారుతున్నాడని భావించిన భార్య ఫర్హానా బేగం, ప్రియుడు షేక్ మన్సూర్‌తో కలిసి పథకం పన్నింది.అదివారం అర్ధరాత్రి సమయంలో గాఢ నిద్రలో ఉన్న సజ్జాద్ ఖాన్‌పై నిందితులిద్దరూ కలిసి ప్లాన్ ప్రకారం దాడి చేశారు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా టవల్‌తో గొంతు బిగించి అత్యంత కిరాతకంగా హత్య చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన ఒకటవ టౌన్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, విచారణ ద్వారా అసలు నిజాన్ని రాబట్టారు. హత్యకు పాల్పడిన భార్య ఫర్హానా బేగం (ఏ-1), ఆమె ప్రియుడు షేక్ మన్సూర్ (ఏ-2)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన టవల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. దీంతో న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించినట్లు ఒకటవ టౌన్ పోలీసులు తెలిపారు.

ప్రశాంత్--వసంత దంపతులను ఆశీర్వదించిన కేటీఆర్



గంభీరావుపేట నవంబర్ 15 జనం సాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని జగదాంబ తండాకు చెందిన ప్రశాంత్--వసంత దంపతులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కేటీఆర్ రాకతో జగదాంబ తండాలో సందడి నెలకొనగా, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, సాంకేతి రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, వెంకట్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు ఎగదండిస్వామి, అర్జున్, ప్రశాంత్, నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్, వేణు, మాజీ ఏఎంసీ చైర్మన్ హనుమంతరెడ్డి, కొమ్మిశెట్టి లక్ష్మణ్, వహీద్, శివయ్య, కుతుబ్, చిట్టెంపల్లి బిక్షపతి, దోసల శంకర్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా సత్తు శ్రీనివాస్ రెడ్డి



తంగళ్ళపల్లి నవంబర్ (16) జనం సాక్షి.సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సత్తు శ్రీనివాసరెడ్డి నియమి తులయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు చైర్మన్ గా సత్తు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గా గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, డైరెక్టర్లను నియమించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో సోమవారం రోజున అధికారుల సమక్షంలో పాలకవర్గంతో కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో రైతులకు ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ధ్వజారోహణ



రుద్రంగి నవంబర్ 16 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం షష్టి రోజున శ్రావణ నక్షత్రంలో స్వామివారి సన్నిధిలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సోమవారం రోజున గురుస్వామి అట్టపెల్లి మల్లేశం,వేద పండితులు కూర్మాచలం వర్షిత్, సత్యనారాయణ, మంత్రోచ్చారణ మధ్య కలిసి గణపతి పూజ ,నవగ్రహ పూజ పుణ్య వచనం నిర్వహించి అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మల్లేశం మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రం రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం బజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

సర్ కో-ఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్



తంగళ్ళపల్లి నవంబర్ 16(జనం సాక్షి).సిద్దిపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సర్ కో-ఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్ తంగళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 19న నిర్వహించే భారీ బహిరంగ సభకు భారీగా తరలివచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ బహిరంగ సభ నుండి ఇంటింటికి ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. బతుకమ్మ చీర స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారుగా ఒక కోటి 20 లక్షలకు పైగా మహిళలకు చిలుక పచ్చ రంగు చీరలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా సిద్దిపేట వేదికగా ప్రకటించ నున్నారని అన్నారు. సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ అనుచరులు, నాయకులు,కార్యకర్తలు చేసినటువంటి దోపిడీలను సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ఏ విధంగా ఎండగట్టారో అదే విధంగా సిద్దిపేట నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే హరీష్ రావు నియోజకవర్గంలో జరిగిన అక్రమాలను ప్రజలకు నిజా,నిజాలను తెలుపుతారని వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభకు తంగళ్ళపల్లి మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరనేని రాము, గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, బాలు, పరశురాములు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్, పయ్యావుల శ్రీనివాస్, మాధవరెడ్డి, షేక్ ఇక్బాల్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్ల నిర్లక్ష్యంపై బిఆర్ఎస్ ఆగ్రహం

- **కోతలు మొదలై నెల గడిచినా పత్తాలేని కొనుగోళ్లు**
- **కొనుగోలు కేంద్రాల సందర్శనలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్**



చిగురుమామిడి నవంబర్ 16(జనంసాక్షి):వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్య వైఖరిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ లో ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులను పట్టించుకోని ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు.వరి కోతలు మొదలై నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం దారుణమని మండిపడ్డారు.ప్రభుత్వ కార్యాలయాల ముందే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దళారులు యథేచ్ఛగా తూకాలు వేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.కళ్ళముందే అన్నదాతలు పెద్ద ఎత్తున నష్టపోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాక్షాత్తు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాకాలోనే దళారుల హవా నడుస్తుండటం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక రైతులు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తోందని అంజయ్య ధ్వజమెత్తారు. కనీసం రైతులకు అండగా నిలువలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని,తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను సజావుగా నడపాలని,దళారుల ఆగడాలను అరికట్టాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతుల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని దళారులు అందరకాడికి దోచుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని మామిడి అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు సెంటర్ల సందర్శన అనంతరం వెంటనే ధాన్యాన్ని కొనుగోళ్లు చేయాలని ప్రజావాణిలో అధికారులకు నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమండ్ల సత్యనారాయణ,ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రాజు యాదవ్,కత్తుల రమేష్,బుర్ర తిరుపతి గౌడ్,కలువల సంపత్ రెడ్డి,మాజీసర్పంచ్ లు సన్నిల్ల వెంకటేష్,బెజ్జంకి లక్ష్మణ్,సర్వర్ పాష,మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,దేశిని రాజయ్య గౌడ్,దొనపాటి కృష్ణారెడ్డి,చిరంజీవి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత పెడదారి పట్టొద్దు.. చిన్న తప్పిదమే జీవితాన్ని నాశనం చేస్తుంది

- **ప్రేమ పేరుతో మోసాలు, మైనర్ డ్రైవింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన**
- **శ్రీ సాయి విజ్ఞాన్ హైస్కూల్‌లో పోలీస్ కళాబృందం ఆటపాటలతో చైతన్య కార్యక్రమం**



సదాశివనగర్, నవంబర్ 16 (జనంసాక్షి):యువత చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చిన్న వయసులో చేసే తప్పిదాలు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతాయని కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సోమవారం సదాశివనగర్ మండలంలోని పద్మాజీ వాడి ఎక్స్ రోడ్లో గల శ్రీ సాయి విజ్ఞాన్ హైస్కూల్‌లో విద్యార్థులకు సామాజిక అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బాలబాలికలపై జరిగే నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులను నమ్మి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను పాటిస్తూ ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని, ఎలాంటి చిన్న తప్పిదానికీ పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.మూఢనమ్మకాలను నమ్మకుండా సైన్స్, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, మోసపూరిత మాటలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని వివరించారు. మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్ వివరించారు.అత్యవసర నంబర్లపై అవగాహన:సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, మాదక ద్రవ్యాల సమాచారాన్ని 1908 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ నంబర్ 8712686094, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు కాల్ చేయాలని వివరించారు.పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు.శేషారావు, పోలీస్ కానిస్టేబుల్ ప్రభాకర్ మాటలు, పాటల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు టి. విష్ణువర్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రామ్‌కుమార్ లేని లోటు పూడ్చలేనిది

మున్సిపల్ చైర్మన్ ఒద్నాల శ్రీనివాస్



మంథని, నవంబర్ 16, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో నిర్వహించిన అక్షర యోధుడు, సీనియర్ జర్నలిస్టు కీ.శే. పెండ్యాల రామ్ కుమార్ సంతాప సభను నిర్వహించడం జరిగింది. ఆదివారం రాత్రి మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో సంతాప సభకు మంథని మున్సిపల్ చైర్మన్ ఒద్నాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా రామ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఒద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... రామ్ కుమార్ ని కోల్పోవడం మంథనికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచి సామాజిక ఉద్యమాల్లో ముందుండి, జర్నలిస్టుగా పేదవాడి కన్నీటిని అక్షరంగా మార్చి ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపిన గొప్ప మనిషి అని కొనియాడారు. "రామ్ కుమార్ అంటే కేవలం ఒక విలేకరి కాదు, ప్రజల మనిషి. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చే మనిషి. ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిది. ఆయన కుటుంబానికి అండగా ఉంటాం. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి" అని ఒద్నాల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ రామ్ కుమార్ జర్నలిస్టు ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ మాట్లాడుతూ.. రామ్ కుమార్ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు రామ్ కుమార్ నివాళులర్పించారు. చివరగా 2 నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సభలో మున్సిపల్ కౌన్సిలర్ వంశీ, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ప్రముఖ న్యాయవాది కేతిరెడ్డి రఘూత్తమ్ రెడ్డి, విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతీ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్ట్ లు కొమురోజు మారుతీ, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణరెడ్డి, ఆర్ల బాపు, సభ్యులు, పాత్రికేయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీరామోజు రాజ్‌కుమార్ ఎన్నిక

మూడవసారి ఎన్నికపై పలువురి హర్షం



చిగురుమామిడి నవంబర్ 16(జనంసాక్షి):బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పూర్తిస్థాయి నూతన కమిటీ నియామకం,ఈ నెల 26న కరీంనగర్‌లో జరిగే భారీ బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా యువజన కార్యదర్శి రంగు సంపత్,కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ హాజరై నూతన కమిటీని ప్రకటించారు.మండల అధ్యక్షుడిగా సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీరామోజు రాజ్ కుమార్ మూడవసారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన కార్యదర్శిగా గట్టు ప్రశాంత్,ఉపాధ్యక్షులుగా పొగాకుల రమేష్, పిల్లి తిరుపతి,కోశాధికారిగా పెసరి శ్రీనివాస్, కార్యదర్శులుగా అనుమోజు బాలకృష్ణమాచారి,బరిగల మధుకర్,నిలిగొండ కిషన్ నియమితులయ్యారు.సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ లుగా గుజ్జుల రాజ్ కుమార్,పచ్చిమట్ల రాజ్ కుమార్, బొల్లి అనిల్ కుమార్,కూన అనిల్ కుమార్, యూత్ అధ్యక్షుడిగా గుడిసె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా గంగుల లింగయ్య,ఉపాధ్యక్షులుగా కొత్తపెల్లి శ్రీకాంత్, కూన సురేష్, విద్యార్థి కమిటీ అధ్యక్షుడిగా కనివేని జితేందర్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి వినోద్ కుమార్, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడిగా సిరవేణి సంపత్, ప్రధాన కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులు,కార్యదర్శిగా నిలిగొండ దశరథం,జిల్లా కమిటీ సభ్యులుగా మూల శ్రీనివాస్, కూరేళ్ల కిషోర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీసీల రాజకీయ, ఉద్యోగ వాటాకై జరుగుతున్న పోరాటంలో భాగంగా నవంబర్ 26న కరీంనగర్‌లో జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని బీసీలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి గందె రమేష్, జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి, సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని పరశురాములు, గ్రామ శాఖల అధ్యక్షులు బరిగెల సదానందం, పెసరి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, దంచనోజు చంద్రశేఖర్, పెసరు మొగిలి, మూసాపూరి సంపత్, చెరుకు చిన్న సమ్మయ్య, పాండు, బొల్లి రమేష్, రాజయ్య, గంగుల ఐలయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పదవి నియామకంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అసహనం

సర్ కో-ఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్



తంగళ్ళపల్లి ,నవంబర్(16) జనం సాక్షి.సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతించడం లేదని సర్ కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ పదవి పై అధిష్టానం ప్రకటించిన విషయం మా దృష్టికి రాలేదని అన్నారు. సిరిసిల్ల, తంగళ్ళపల్లి ప్రాంతాల నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి, డైరెక్టర్ల ఎంపిక కోసం నివేదికలు పంపించామన్నారు.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉండి సిరిసిల్లలో ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్నప్పుడు పార్టీ జెండాను చేత పూని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసి, అక్రమ కేసులలో జైలుకు సైతం వెళ్లి వచ్చారని గుర్తు చేశారు. అధిష్టానం ఇలాంటి వారికి కాకుండా మరొకరికి పదవులను ప్రకటించడం సరైంది కాదన్నారు. పదవులను ప్రకటించే ముందు అధిష్టానం ఆ వ్యక్తి అర్హుడేనా అని విచారణ చేసి ఉండాలని మా అభిప్రాయమన్నారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, సీనియర్ నాయకులకు ఏఎంసీ చైర్మన్ పదవిని పై మన నిర్ణయాలను కూడా అడగని స్థితిలో అధిష్టానం ఉందని పేర్కొన్నారు. వారు ప్రకటించిన డైరెక్టర్లు కూడా ఏఎంసీ చైర్మన్ పై అసంతృప్తిగా ఉన్నారని ఈ మీడియా సమావేశమే దానికి నిదర్శనం అన్నారు. జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు విన్నవించుకునేది ఒకటే పార్టీలోని సీనియర్లను, జూనియర్లను మమేకం చేస్తూ అధ్యక్ష , డైరెక్టర్ల స్థానాలను ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై అధిష్టానానికి మా నిర్ణయం తెలిపి ముందుకు తాగుతామని వెల్లడించారు. సోషల్ మీడియాను నమ్ముకుని కొందరు చేసే రాజకీయాలు, కోవర్టు రాజకీయాలు చేసేవారికి వర్తిస్తాయని హేద్దేవా చేశారు. నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజా సమస్యలపై పోరాడి, ప్రజా సమస్యలను వెలికి తీసి, రైతులసంక్షేమాన్ని, అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకువెళ్లే నాయకులే కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బైరనేని రాము, గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, బాలు, పరశురాములు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్, పయ్యావుల శ్రీనివాస్, మాధవరెడ్డి, షేక్ ఇక్బాల్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో గ్రామదేవతలు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి

ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



వీణవంక నవంబర్ 16(జనంసాక్షి) వీణవంక మండలంలోని రెడ్డిపల్లి,గ్రామ ఆమ్లెట్ గ్రామాలు అచ్చంపల్లి,కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భూలక్ష్మి,మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా రూ.2,50,000 విరాళాన్ని అందజేశారు.గ్రామ ప్రజల ందరికీ అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.వారి వెంట మండల నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి,సర్పంచులు మెడగొని తిరుపతి గౌడ్,కుమారస్వామి,సంపత్ రెడ్డి,నాయకులు పోతుల నరసయ్య, అడిగొప్పుల సత్యనారాయణ, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి,వడ్డేపల్లి భూమయ్య,మర్రి స్వామి,తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జంగంరెడ్డిపల్లి, జవారిపేటలో రైతులకు భూమి రీ-సర్వేపై అవగాహన



ఇల్లంతకుంట, నవంబర్ 16 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లి, జవారిపేట గ్రామాల్లో భూమి రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందుకోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆయా గ్రామాల్లో రైతులకు భూమి రీ-సర్వే ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రీ-సర్వే నిర్వహణ ఉద్దేశ్యం, దాని ప్రాముఖ్యత, సర్వే ప్రక్రియలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధికారులకు అందించాల్సిన సహకారం గురించి వివరించారు. భూముల వివరాల నమోదు, సర్వే ప్రక్రియలో రైతులు చురుకుగా పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా ఆదివరాహస్వామి కళ్యాణ మహోత్సవం



కమాన్‌పూర్, నవంబర్ 16, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి దేవస్థానంలో సోమవారం మాస కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామానుజచార్యులు వేద మంత్ర ఉత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. కార్తీక మాసం కు తోడు స్వామివారి కళ్యాణ మహోత్సవం కావడంతో ఆదివారాహ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంత రెడ్డి, ఆలయ డైరెక్టర్లు పిల్లి రాజు, బూస శ్రీనివాస్ , తీగల రాజయ్య, తిమ్మారాజు గిరిజ, సాగి శ్రీనివాస్ రావు, కొంతం శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఒకటే ఫిర్యాదు



మల్యాల నవంబర్ 16 (జనం సాక్షి) మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 1 ఫిర్యాదు పంచాయతీరాజ్ సంబంధించి వచ్చింది.ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీఓ ఆమని మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, గోశాలకు దానా పంపిణీ

ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు



చిగురుమామిడి నవంబర్ 16(జనంసాక్షి):మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాసబత్తిని ఓదెలు కుమార్ తన కుమారుడు కపి వరుణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థులు గ్లాసులు లేకపోవడంతో భోజనం చేసే ప్లేట్లలోనే పాలు,రాగిజావ తాగడం చూసి చలించిపోయిన ఓదెలు కుమార్,విద్యార్థులందరికీ గ్లాసులు అందించాలని సంకల్పించారు .ఇందులో భాగంగా తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలలోని విద్యార్థులందరికీ గ్లాసులను పంపిణీ చేశారు.అదేవిధంగా, కరీంనగర్ బైపాస్ ప్రాంతంలోని గోశాలకు తన వంతు విరాళంగా 50కేజీల దానాను అందజేశారు.విద్యార్థుల అవసరాన్ని గుర్తించి దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్, కపి వరుణ్ లను ఎం.ఈ.ఓ, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఉపాధ్యాయులు తిరుపతి, మంజుల, వేణు, చారి, పవన్ కుమార్, సవిత, శ్రీదేవి, సూర్య ప్రకాష్,మునిందర్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

అంగన్వాడీలకు నూతన భవనాలు, ప్రహరీ గోడలు


కావాలని చిన్నారుల వినతి

రుద్రంగిలో బాలల ప్రజావాణి



రుద్రంగి, నవంబర్ 16 (జనం సాక్షి)జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్ ఆదేశాల మేరకు రుద్రంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం బాలల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా రుద్రంగి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు రుద్రంగి-3, 4, 5 మరియు గువ్వలగుండి తండా, కొచ్చగట్టు తండా కేంద్రాలలో మౌలిక వసతుల కొరత, నూతన భవనాల నిర్మాణం మరియు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని కోరుతూ సంబంధిత కేంద్రాల ప్రీ-స్కూల్ పిల్లలు ఎంపీడీవో మరియు తహసీల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు.తమ కేంద్రాలకు సొంత భవనాలు లేక, ప్రహరీ గోడలు లేక ఇబ్బందులు పడుతున్నామని చిన్నారులు వినతి పత్రంలో పేర్కొన్నారు. నూతన భవనాలు నిర్మించి, ప్రహరీ గోడలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రాజెక్టు సీడీపీఓ సౌందర్య,సూపర్వైజర్ శ్రీమతి మమత, అంగన్వాడీ టీచర్లు మంజుల, అనసూయ,కవిత, శారద,రజిత,సునీత పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు



గంభీరావుపేట నవంబర్ 15 తెలుగు సాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. వీటిలో తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి రెండు, టీజీవీఎన్పీడీసీఎల్కు మూడు, ఏపీఎంకు ఒకటి, హౌసింగ్ ఏఈకి ఒక ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

రుద్రంగిలో మొదటి ఫామ్ పాండ్ ప్రారంభం

సొంత పొలంలో శ్రీకారం చుట్టిన సర్పంచ్ గండి నారాయణ



రుద్రంగి, నవంబర్ 16 (జనం సాక్షి)ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫామ్ పాండ్స్ (పొలాల వద్ద స్టోరేజ్ గుంతలు) నిర్మాణ పథకానికి రుద్రంగి మండల కేంద్రంలో శ్రీకారం చుట్టారు. గ్రామంలో మొట్టమొదటి స్టోరేజ్ గుంతను సోమవారం సర్పంచ్ గండి నారాయణ తన సొంత పొలం వద్ద ప్రారంభించారు.పొలాల వద్ద ఉండే బోర్ల వద్ద వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు, భూగర్భ జలాలను పెంచుకునేందుకు ఈ ఫామ్ పాండ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. వర్షం పడినప్పుడు వృథాగా పోయే నీటిని గుంతలో నిల్వ చేసుకుంటే, వేసవిలో కూడా బోర్లలో నీటి మట్టం తగ్గకుండా ఉంటుందని, పంటలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. తానే ముందుగా తన పొలంలో గుంత తవ్వించి రైతులకు ఆదర్శంగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.ఈ పథకంలో రైతులు తమ భూమి విస్తీర్ణాన్ని బట్టి రెండు రకాల గుంతలు నిర్మించుకోవచ్చు.1. 12 ఇ 12 మీటర్ల గుంత,భూమి అవసరం : 2 గుంటలు (242 గజాలు) ,అంచనా వ్యయం : రూ.80 వేలు,పని దినాలు : 400,2. 20 ఇ 20 మీటర్ల గుంతభూమి అవసరం 5 గుంటలు (605 గజాలు)అంచనా వ్యయం రూ. 4 లక్షలు,పని దినాలు : 11 వందల రోజులు,ఉపాధి హామీ పథకం ద్వారా ఈ గుంతల నిర్మాణానికి పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అదే సమయంలో గ్రామంలోని కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని సర్పంచ్ వివరించారు.బోరు ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, వార్డు సభ్యులు దేవల రవి, గ్రామస్తులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో డిఆర్డిఏ ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వీణవంక నవంబర్ 16(జనం సాక్షి:) వీణవంక మండలంలోని పలు గ్రామాలోకనపర్తి,మామిడాలపల్లి, ఇప్పలపల్లి,బ్రాహ్మణపల్లి,గ్రామాల్లో సోమవారం మహిళా స్వశక్తి సంఘాల ఆధ్వర్యంలో పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచులు ఏపీఎం సుధాకర్, మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి రైతులు పంట పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ సూచన మేరకు శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని,ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని వారన్నారు, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.గ్రామాలలోని ట్రాక్టర్ యజమానులు జిపిఎస్ సదుపాయం పెట్టుకోవాలని ఆలా జిపిఎస్ అనుసంధానం తప్పనిసరి అని ఈ వాహనాలలో పంపిన వరి ధాన్యాన్ని మాత్రమే అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో కనపర్తి సర్పంచ్ మహాకళ ఉమాదేవి శ్యామ్ సుందర్ రెడ్డి,మామిడాలపల్లి సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి,ఇప్పలపల్లె సర్పంచ్ మెతుకు కోమల్ రెడ్డి, బ్రహ్మణపల్లి సర్పంచ్ కుమారస్వామి, డిఆర్డిఏ ఏపీఎం సుధాకర్,సీసీలు ఘన శ్యామ్,ఆనంద్,తిరుపతి,మామిడి పద్మ,తిరుపతి, తోపాటు ఉపసర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు, రైతులు,హమాలి సంఘం నాయకులు,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.వీటి అధ్యక్షులు ఆడిచెర్ల వరలక్ష్మీ, కొలిపాక సునీత, రేణుక, భాగ్యలక్ష్మీ, సరోజన, కార్యదర్శులు సుమల్య, లక్ష్మి, ప్రవళిక, మానస, పిట్ట రోజారాణి, సభ్యులు తిరుపతమ్మ, దేవిక, పద్మ, పులాం రాదు నీల భాగ్య, వరాల రజిత, సీసీలు సూరోజు ఘనశ్యామ్, సుకాసి తిరుపతి, శ్రీకాంత్, తో పాటు రైతులు, హమాలీలు, పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 16(జనం సాక్షి);బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణి తో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బోర్డుపై (చిల్డ్రన్ యూ ఆర్ ద ఫ్యూచర్.. ఫ్లై హై వీ ఆర్ విత్ యూ)అనే సందేశాన్ని జిల్లా కలెక్టర్ రాసి సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన బాలల నుంచి అర్జీలు స్వీకరించారు. దివ్యాంగులు పెన్షన్, అదనపు తరగతి గదులు, విద్యాలయంలో వసతులు, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశం కల్పించాలనే అంశాలపై దరఖాస్తులు ఇవ్వగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బాలలకు మెరుగైన భవిష్యత్తును అందించడంతో పాటు, వారి హక్కులను కాపాడి, సమస్యలకు పరిష్కారం చూపడమే బాలల ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, విద్యాధికారి విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు



ఉమ్మడి మేడిపల్లి, నవంబర్ 16 (జనంసాక్షి): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండ లంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు సోమవారం రోజు జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్న లిస్టులు కేకు కట్ చేసి స్వీట్లను పంచారు. సందర్భంగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏదులాపురం దయాకర్ మాట్లాడుతూ 1966 నవంబర్ 16న ప్రెస్ క్లబ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగిందని జర్నలిస్టుల హక్కులకు నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ నవంబర్ 16 ను జాతీయ పత్రిక దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. సమాజంలో నాలుగవ స్తంభంగా ఉంటూ సమాజంలో జరుగుతున్న కుళ్ళును నిరంతరం పత్రికా ముఖంగా కడిగి వేస్తూ, వాస్తవాలను ప్రజలకు చేరవేస్తూ నిస్వార్థంతో సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడుతున్నామని గర్వంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లు మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావు, ప్రధాన కార్యదర్శి ధూమల ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎండి రహీం, కోశాధికారి అందే అశోక్, సభ్యులు చింత కింది లక్ష్మీపతి, ఎండి రఫీ, చిరుమళ్ళ వజ్ర లింగం, పల్లికొండ సాయి, జంగిలి గంగా నరసయ్య, ధూమల అనిల్ కుమార్, మాదం మహేష్, చిరంజీవి, మెట్టు ప్రకాష్, ధూమాల ఆనంద్, అందే ప్రవీణ్ లు పాల్గొన్నారు.

ప్రత్యేక బాలల ప్రజావాణి విద్యార్థుల వినతిపత్రం

జిల్లా కలెక్టర్ కు



ముస్తాబాద్ నవంబర్ 16 (జనం సాక్షి)గూడూరు ప్రాథమిక పాఠశాలలో కోతుల బెడద నివారణకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు శిథిలావస్థ లో ఉన్న తరగతి గది స్థానంలో నూతన తరగతి గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల వినతి. జిల్లా కలెక్టర్క కు గూడూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందించారు, ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టి సునీత కలెక్టర్ కు విన్నవించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ మండలం, గూడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులము. పాఠశాలలో ప్రస్తుతం కోతుల బెడద తీవ్రంగా ఉంది. కోతులు పాఠశాల ఆవరణలోకి వచ్చి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు కోతులు దాడి చేస్తాయోననే భయంతో పాఠశాలలో గడపాల్సి వస్తోంది. దీనివల్ల మా ప్రాణాలకు భద్రత లేకుండా పోవడమే కాకుండా, ప్రశాంతంగా చదువుకోలేకపోతున్నాము.అదేవిధంగా మా పాఠశాలలో మొత్తం రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒక తరగతి గది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఆ గదిలో చదువుకోవడం విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారింది. సరైన తరగతి గదులు లేక విద్యా భ్యాసానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యార్థుల భద్రతను, విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని దయచేసి క్రింది సమస్యలను పరిష్కరిం చవలసిందిగా మనవి చేస్తున్నాము. పాఠశాల ఆవరణలో కోతుల బెడద నివారణకు తగిన చర్యలు చేపట్టి, సురక్షితమైన సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. శిథిలావస్థకు చేరిన తరగతి గదిని సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రమాదకరమైన గదిని వినియోగం నుంచి తొలగించాలి. మా పాఠశాలకు అదనంగా నూతన తరగతి గది నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైనవాతావరణంలో విద్యను అభ్యసించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి.మా చిన్నారుల భద్రతే మా భవిష్యత్తుకు పునాది. కావున మా సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ గారిని వినమ్రంగా కోరుతున్నాము. అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, టీచర్ స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు

దివ్యాంగులకు వృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



సైదాపూర్ నవంబర్ 16 (జనం సాక్షి) సైదాపూర్ మండలంలోని దివ్యాంగు లు, వయోవృద్ధులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అందించేందుకు అలింకో సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అలింకో సంస్థ ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయక పరికరాలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.అలింకో సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి వారికి అవసరమైన కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, చేతి కర్రలు, వీల్‌చైర్లు, మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు తదితర సహాయక ఉపకరణాలను ఉచితంగా అందజేస్తామని వెల్లడించారు.నవంబర్ 16న సైదాపూర్‌లో ప్రారంభమైన శిబిరాలు 17న ఎల్కతుర్తి, 18న భీమదేవరపల్లి, 20న కోహెడ, 21న చిగురుమామిడి మండలాల్లో నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 25, 26, 27 తేదీల్లో హుస్నాబాద్ మండలంతో పాటు పట్టణంలో శిబిరాలు నిర్వహించి, అనంతరం అక్కన్నపేట మండలంలో కూడా ఈ కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్క దివ్యాంగుడు, వృద్ధుడు కూడా సహాయక ఉపకరణాలు అందకుండా మిగిలిపోకూడదన్నదే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లోని అర్హులను గుర్తించి శిబిరాలకు తీసుకురావడంతో పాటు వైద్య పరీక్షల అనంతరం తిరిగి వారి గ్రామాలకు చేర్చే బాధ్యత తీసుకోవాలని సూచించారు డీఆర్‌డీఓ, ఏసీఎల్, కలెక్టర్ స్థాయిలో దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను పర్యవేక్షి స్తున్నామని వెల్లడించారు.ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు, వయో వృద్ధులకు అవసరమైన సహాయక ఉపకరణాలను గుర్తించి ఉచితంగా అందించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో యాదగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి పంతంగి రవీందర్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

ఎమ్మార్వోకు వినతి పత్రం



కథలాపూర్ నవంబర్ 16 (జనం సాక్షి)కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామ సర్పంచ్ ఆకుల సుజాత అండ్ రాజేందర్ గ్రామం ప్రజలు ఓషన్ పేట గ్రామ సర్వే నెంబర్ 412 లో గణేష్ గుట్ట ప్రాంతం లో సుమారుగా 50 ఎకరాల రెవెన్యూ ప్రభుత్వ భూమి ఉన్నందున దీనిలో సుమారు 25 ఎకరాల వరకు మోకామీద ఉన్న రైతులు సాగు చేయడం జరుగుతుంది గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామం ప్రజలు కలిసి వ్యవసాయ మార్కెట్ కొరకై భూమిని చదును చేశారు. అట్టి భూమిని మోకామీద లేని కొందరు రైతులు సాగు చేయడానికి రావడం జరుగుతుంది దీంతో వ్యవసాయ మార్కెట్ ధాన్యం ఆరు పెట్టుకోవడానికి కొరకు చదును చేసిన భూమి లేకుండా పోతుందేమోనని రైతుల ఆందోళన చెందడం జరిగింది ఈ సర్వే నెంబర్ 412 పూర్తిగా సర్వే చేసి రైతులకు వ్యవసాయ మార్కెట్ ధాన్యం ఆరబెట్టుకోవడానికి సుమారుగా 19 ఎకరాల అవసరం పడుతుందని కావున గ్రామ ప్రజల సమస్యని కథలాపూర్ ఎమ్మార్వో రమేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించి 19 ఎకరాల భూమి సర్వే చేసి హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరడం జరిగింది. మరియు కొందరు రైతులు పట్టా ఉన్నవారు సమస్యను పరిష్కరించమని గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు కావున 412 నెం సర్వే భూమిలో అర్హులైన వారికి చట్టప్రకారంలో ఇవ్వాలని ఎమ్మార్వోకు సర్పంచ్ ఆకుల సుజాత రాజేందర్ మరియు పోశంపేట గ్రామ రైతులు ప్రజలు తెలియజేసారు.

వైకుంఠ రథం అప్పగింత కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ నరేష్



ముస్తాబాద్ నవంబర్ 16 (జనం సాక్షి)స్వర్గీయ సురభి శ్రీనివాసరావు -- సురభి రామారావు గార్ల జ్ఞాపకార్థం, వారి మనవడు గౌరవనీయులు నిర్మాత సురభి లక్ష్మణరావు బంధనకల్ మరియు మొర్రపూర్ గ్రామాల ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని అందించడం జరిగింది. వైకుంఠ రథాన్ని మన గ్రామానికి అధికారికంగా అప్పగించడం జరిగింది గ్రామ ప్రజల తరపున ప్రొడ్యూసర్ సురభి లక్ష్మణరావు గారి ప్రత్యేక ధన్యవాదాలు, ఈ కార్య క్రమానికి వచ్చేసిన గ్రామ పాలకవర్గ సభ్యులు, అన్ని కుల సంఘాల పెద్దలు, అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రజల అందరికీ ధన్యవాదములు.

ఎండపల్లి మండల ప్రజావాణికి మూడు దరఖాస్తులు

13 శాఖల అధికారుల హాజరు.. సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో ఆదేశం



ఎండపల్లి: నవంబర్ 16 జనం సాక్షి ::- ఎండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో డి. కృపాకర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి మూడు దరఖాస్తులను అధికారులు స్వీకరిం చారు.అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, పశుసంవర్ధక, విద్య, వైద్య, రెవెన్యూ, విద్యుత్, సంక్షేమ, హౌసింగ్ తదితర శాఖలకు చెందిన మొత్తం 13 మంది అధికారులు, సిబ్బంది హాజర య్యారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేయాలని ఎంపీడీవో డి. కృపాకర్ సూచించారు.

లేబర్ కోడ్స్ లనురద్దు చేయాలి



ముస్తాబాద్ నవంబర్ 16 (జనం సాక్షి)ముస్తాబాద్ మండల కేంద్రంలో భవని ర్మాణరంగా కార్మిక సంక్షేమం కొరకై బీసీ డబ్ల్యూ ఎఫ్ ఐ సిఐటియు అనుబంధ సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి మాట్లాడుతూ కార్మికుని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమానికి ముందస్తుగా వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బులు కార్మికులకే చెందా లని 29 చట్టాలను నాలుగు కోడ్స్ గా విజింపిన బిజెపి ప్రభుత్వానికి చలో పార్లమెంట్ నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు డిసెంబర్ 1 ,2, 3 రోజులు ఈ లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని వెల్ఫేర్ రోడ్ లో ఉన్న డబ్బులు లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి చెందిన ఉండాలని 55 సంవత్సరాలు నేను నా ప్రతి కార్మికునికి పెన్షన్ అందజేయాలని పలు డిమాండ్లతో ముస్తాబాద్ మండల కేంద్రంలో నిరసనలు తెలపడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు కంచం లక్ష్మణ్ గడ్డికుమార్ గడ్డి బిక్షపతి ఆకుల నరేష్ ఆంజనేయులు వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి



మల్యాల నవంబర్ 16 (జనం సాక్షి) మల్యాల మండలం నూకపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చి ఢీకొట్టిన కారు నడిపి మల్లయ్య (65) వ్యక్తి మృతి ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.వివరాల్లోకి వెళితే మద్దుట్ల గ్రామానికి చెందిన చుంచుల నడిపి మల్లయ్య (67) అనే వ్యక్తి మల్యాల క్రాస్ రోడ్ నుండి జగిత్యాల్ ప్రధాన రహదారి నూకపల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం సుమారు 9:40 గంటల సమయంలో కొబ్బరికాయలు కొనుగోలు చేయడానికి రోడ్డు దాటుతూ మహాలక్ష్మి మార్ట్ వైపు వెళ్తుండగా ముత్యంపేటకు చెందిన చేన్నవేని మాధవన్ కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్తున్న బాలెనో కారు నంబర్ టీఎస్ 21 ఈ 9444 అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఢీకొట్టడంతో మల్లయ్యకు తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది.వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడి భార్య చుంచుల రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మానవతా దృక్పథంతో స్పందించిన మృతుని కుటుంబ సభ్యులు,మల్లయ్య నేత్రాలను హైదరాబాద్‌లోని ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు దానం చేశారు.

రాణాపూర్ గ్రామంలో భూ ఆ-సర్వే పనులను పరిశీలించిన పాలకుర్తి తాసిల్దార్



మంథని , నవంబర్ 16, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామాన్ని మండల తాసిల్దార్ కోటేశ్వర్ రావు సందర్శించి భూ రీ-సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. భూమి కలిగి ఉన్న ప్రతీ రైతు తప్పక సర్వేలో పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులందరూ రైతులను చైతన్య పరిచి సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్, ఉపసర్పంచ్ దుర్శేట్టి నాగమణి మరీను, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 154 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఏసీపీ శ్రీశైలంలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లబ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

హుజురాబాద్ క్లబ్ కొత్త కార్యవర్గానికి కెప్టెన్ అభినందన

కొత్త కార్యవర్గానికి దిశానిర్దేశం



హుజూరాబాద్, నవంబర్ 16 (జనం సాక్షి):హుజూరాబాద్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం హనుమకొండలోని మాజీ ఎంపీ, క్లబ్ గౌరవాధ్యక్షుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి కట్కూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రభాకర్ రావు, సంయుక్త కార్యదర్శి శివనాదుని వేణు, కోశాధికారి గర్రెపల్లి శ్రీనివాస్ తదితరులు కెప్టెన్ ను కలిశారు. వీరి వెంట బండ శ్రీనివాస్, వర్ధనేని రవీందర్రావు ఐరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. కార్యవర్గ సభ్యులు కెప్టెన్‌ను ఘనంగా సన్మానించి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. క్లబ్ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఆయనతో చర్చించారు. కొత్త కార్యవర్గాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. క్లబ్ నిర్మాణ బాధ్యతలు పర్యవేక్షించిన ఇంజనీర్ సత్యనారాయణ రావును కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ... హుజూరాబాద్ క్లబ్‌కు ఎంతో చరిత్ర, ప్రత్యేకత ఉన్నాయని, దాని ప్రతిష్ఠను కాపాడుతూ మరింత అభివృద్ధి చేసే బాధ్యత నూతన కార్యవర్గంపై ఉందన్నారు. క్లబ్ కోసం గతంలో ఎంతో శ్రమించి విలువైన స్థలాన్ని కాపాడటంతోపాటు, నూతన భవన నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత కార్యవర్గం కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ క్లబ్‌ను భావితరాలకు ఒక మంచి వారసత్వంగా అందించాలని ఆకాంక్షించారు. క్లబ్ నిర్వహణలో వ్యక్తిగత అభిప్రాయాలకు, రాజకీయాలకు తావులేకుండా సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. సభ్యులకు, వారి కుటుంబాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా కార్యక్రమాలను రూపొందించాలని, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యకలాపాలను మరింత విస్తరించాలని చెప్పారు. ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత, ఖర్చుల విషయంలో పొదుపు పాటిస్తూ క్లబ్‌కు ఆర్థిక భారం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. క్లబ్ కార్యకలాపాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని, కార్యవర్గ సభ్యులందరికీ బాధ్యతలు అప్పగించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి నిర్ణయం క్లబ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలని, సభ్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. క్లబ్ అభివృద్ధికి తన అనుభవాన్ని, సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని, అవసరమైనప్పుడు తనను సంప్రదించాలని నూతన కార్యవర్గానికి భరోసా ఇచ్చారు.కెప్టెన్ లక్ష్మీకాంతరావు సూచనలను స్వీకరించిన నూతన కార్యవర్గ సభ్యులు క్లబ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కట్కూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్ రావు, సంయుక్త కార్యదర్శి శివనాథుని వేణుగోపాల్, కోశాధికారి గర్రెపల్లి శ్రీనివాస్, బండ శ్రీనివాస్, క్రిషర్ రవీందర్ రావు, ఐరెడ్డి భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గడ్డం ధర్మారెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, గోలి సురేష్, అక్కినపల్లి అనిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంద రమేష్, మాగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందించాలి

ఇంకా అర్హులుంటే గుర్తించి పెన్షన్లు మంజూరు చేయాలి..

ప్రభుత్వానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్



కరీంనగర్ టౌన్, నవంబర్ 16, (జనం సాక్షి)అర్హులైన ప్రతి పేదవాడికి చేయూత పెన్షన్లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పెన్షన్ల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ మొత్తాన్ని రూ. 200 నుంచి రూ. 2,000కు పెంచి పేదలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. కొత్తపల్లి మండలంలో గతంలో 2,327 పెన్షన్లు ఉండగా, తాజాగా మరో 354 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు.అయితే ఇంకా అనేక గ్రామాల్లో అర్హులైన పేదలు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, చిన్నచిన్న సాంకేతిక కారణాలు, రేషన్ కార్డుల నిబంధనలతో కొందరికి పెన్షన్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభల్లో పెన్షన్లు అందని అర్హుల వివరాలు సేకరించి, వారందరికీ పెన్షన్లు మంజూరయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని, పక్షపాతానికి తావులేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్లు పొందిన లబ్ధిదారులకు, నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కరీంనగర్ ఫాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్, గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ పట్టణ అభివృద్ధికి పెద్దపీట

ఆరో వార్డులో నూతన మురికి కాలువల నిర్మాణ పనులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:భీంగల్: పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పట్టణంలోని ఆరో వార్డులో చేపట్టనున్న నూతన మురికి కాలువల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బొదిరే నాగమణి స్వామి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైర్‌పర్సన్ బొదిరే నాగమణి స్వామి మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. టి యు ఎఫ్ డి సి నిధులతో పట్టణంలోని అన్ని వార్డుల్లో నూతన మురికి కాలువల నిర్మాణం, బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని వివరించారు.ముఖ్యంగా మురికి కాలువల నిర్మాణం ద్వారా మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగు పడుతుందని, ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావడమే మున్సిపల్ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా సంబంధిత అధికారులు పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్, వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చంటి లత నర్సయ్య, కౌన్సిలర్లు శ్రీజ నాగేంద్ర,తోట సతీష్, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స అనంతరావు, కాంగ్రెస్ నాయకులు చెప్ప గణేష్ ,మొండి దినేష్, నవీన్,నల్లూరు గంగామణి. ఆరో వార్డు ప్రజలు అరుగుల శ్రీను,భూపతి, దేవిదాస్,రాజన్న, లింబన్న,దయ్య నవీన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.భీంగల్ పట్టణంలోని అన్ని వార్డులు సమగ్రంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పనులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

రైతులకు చేరువలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, నవంబర్ 16, (జనంసాక్షి) : రైతుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామ గ్రామానికీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘశీ మంథని అధ్వర్యంలో మంథని మునిసిపల్ పరిధి లోని గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగులూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ప్రారంభించగా, గద్దలపల్లి, బిట్టుపల్లి కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారశీభించారు. అలాగే ఖానాపూర్, ఎక్లాస్ పూర్, గోపాల్ పూర్, చిన్న ఓదాల, కన్నాల, నాగారం , గుంజపడుగు, సిరిపురం కేంద్రాలను సర్పంచులు సంగెం అరుణ- గట్టయ్య, బొడ్డు రజిత- శ్రీనివాస్, తొంబరపు సుజాత -- తిరుపతి, మేడ రాజయ్య, నాగుల శారద- రాజయ్య, గుడిసె గట్టయ్య, బెల్లంకొండ శ్రీదేవి- సత్య నారాయణ రెడ్డి, దండవేన సంధ్య- బానేష్, గోదారి లక్ష్మి లు ప్రారంబించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేందుకు రవాణా ఖర్చులు భారంగా మారడంతో పాటు, రైతులు తమ విలువైన సమయాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే గడపాల్సి వచ్చేదని అన్నారు.రైతుల కష్టాలను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రతి గ్రామంలో రైతులకు చేరువగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ఈసారి పొలాల్లోనే వ్యాపారులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడికి తగినట్లుగా అత్యధిక మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రజాపాలనలో రైతులకు పంటకు మంచి ధర లభించి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షులు బెల్లం కొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, ఉడుత మాధవి -- పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, వ్యవసాయ అధికారి నవ్య, ఎఇఓ ప్రత్యూష, ఏఎం సి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ యాదవ్, ఆర్ టి ఐ మెంబర్ మంథని సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల స్రవంతి- రమేష్ బాబు, నూకల కమల్, కుర్ర లింగయ్య, పెంటరి రాజు, లై శెట్టి రాజు, ఎల్లంకి వంశీ, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఊదరి శంకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, మాజీ ఎం పిపి కొండ శంకర్, మాజీ వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, మంథని సత్యనారాయణ, మూల పురుషోత్తం రెడ్డి, అక్కపాక సంపత్, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, పుట్ట శంకరయ్య, బొబ్బిలి శ్రీధర్, మంథని శ్రీనివాస్, దాసరి రమాదేవి, రాములు, రాం రాజశేకర్, ఉదరి శంకర్, లలిత వెంకట స్వామి, సత్యనారాయణ, మిటుకు రాశీమూర్తి, పెరుగు సాయి తేజ, బాస అశోక్, గుంజ సత్యనారాయణ, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, తమ్మిశెట్టి సతీష్, నాగరాజు, కొప్పుల రాజయ్య, సుదాటి మొగిలి, మోతుకు స్వప్న, మంథని రాజేష్, ముత్యాల లక్ష్మన్, పొయిల రాజయ్య, పొట్ల శ్రీకాంత్, ఎల్క లక్ష్మి- సదానందం, బొల్లి సమ్మయ్య, ఉదరి లచ్చయ్య, రాజేశ్వరి, ఇసంపల్లి లక్ష్మినారాయన, గోదారి మహేందర్, రైతు సంఘం నాయకులు, హమాలి సంఘం నాయకులు, నాయకులు, అధికారులు, తతితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:రాష్ట్రంలో డిసెంబర్ నెలలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 లో భాగంగా నిజామాబాద్ జిల్లాలో డిసెంబర్ 13 నుండి ఐదు రోజుల పాటు టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు కొనసాగుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఖేలో ఇండియా క్రీడా పోటీలను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సంబంధిత అధికారులతో క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖేలో ఇండియా పోటీలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ కోసం నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఐ.డీ.ఓ.సీ, ఓల్డ్ కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, పార్కులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రముఖ ప్రాంతాల్లో మస్కట్, లోగోతో కూడిన కటౌట్లు, స్టాండీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, యువజన సంఘాలు, క్రీడా సంఘాల భాగస్వామ్యంతో ఖేలో ఇండియా రన్, వాకథాన్ లేదా సైక్లోథాన్ వంటి కార్యక్రమాలను చేపట్టి క్రీడల ప్రాధాన్యతను చాటాలన్నారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎస్ఓ పవన్ కుమార్, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ బహుమతుల ప్రదానోత్సవం



కరీంనగర్, క్రైమ్ నవంబర్ 16, (జనంసాక్షి) :లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కుమార్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల స్వపరిపాలన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు మ్యాదం శివకాంత్ పటేల్ నాయకత్వంలో, 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల ఉదయ్ కార్యక్రమ చైర్మన్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బహిరంగ సభల్లో మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. స్వపరిపాలన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు.సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి పునర్వినియోగ వస్త్ర సంచులను అందజేశారు.అలాగే పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు మొక్కలను పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో వాటిని నాటి సంరక్షించాలని సూచించారు.స్వపరిపాలన పోటీలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మ్యాదం శివకాంత్ పటేల్, కార్యక్రమ చైర్మన్ ఆకుల ఉదయ్, పీఆర్‌సీ కోలా అన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీ ఐత సూరజ్ ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

దుర్శేడు, గోపాలపురంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులకు అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు



కరీంనగర్ టౌన్, నవంబర్ 16, (జనం సాక్షి)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దుర్శేడు, గోపాలపురం గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతుతో విక్రయించుకునేందుకు వీలుగా ఈ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తోట తిరుపతి, గోనె నర్సయ్య, పాలకవర్గ సభ్యులు, 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, 5వ డివిజన్ కార్పొరేటర్ గాదె రూప-శ్రీనివాస్, సంఘ కార్యదర్శి నేతి వేణుమాధవ్, సంఘ నోడల్ ఆఫీసర్ వంశీకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

అభివృద్ధి పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ టౌన్ నవంబర్ 16 (జనం సాక్షి)కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం నగరంలోని 4వ డివిజన్ దుర్శేడు బేడబుడగ జంగాల కాలనీలో స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రారంభించిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్‌కు చెందిన రమేష్, శ్రీధర్, ప్రకాష్, ప్రభాకర్‌తో పాటు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన ప్రదీప్



సిరికొండ , నవంబర్ 16 (జనం సాక్షి) :కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో న ఇటీవల నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అంతర్ జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (అండర్-17 బాలుర విభాగం) పోటీల్లో సిరికొండ సత్యశోధకు పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రదీప్ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. జిల్లా జట్టు తరపున ప్రతినిత్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిందని అన్నారు .మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నట్లు చెప్పారు. కమ్మర్‌పల్లి సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ ఛాంపియన్‌షిప్ కప్‌ను ప్రదీప్‌కు అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాసర్ల నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గంగమోహన్ ,క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

శుభోదయం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

దివ్యాంగులు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణించాలి -- ఏపీఎం ప్రమీల



భీంగల్ నవంబర్ 16 జనం సాక్షి:భీంగల్: భీంగల్ మండల ఐకేపీ ఆధ్వర్యంలో శుభోదయం పాఠశాలలో దివ్యాంగుల బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో పాల్గొనాలని, ఎక్కడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దివ్యాంగులు, ఇతర బాల లకు డ్రాయింగ్, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సీసీ సుమలత, సీనియర్ సీసీలు పురస్తు నరేష్, వర్ణం శ్రీనివాస్, మండల అకౌంటెంట్ గణేష్, ఆపరేటర్ ముత్యం, పాఠశాల సిబ్బంది వరలక్ష్మి, లక్ష్మి, మండల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట మండల కార్యవర్గ విస్తరణ సమావేశం



లింగంపేట్ నవంబర్ 16(జనం సాక్షి) లింగ పేట మండల బీజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఈరోజు మండల కార్య వర్గ విస్తరణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి హోటల్ శ్రీనివాస్ రావడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రానున్న స్థానిక ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల దృష్టి కోణంతో మండల పార్టీల యొక్క బలోపేతానికి మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికారం దిశగా బిజెపి పార్టీ పావులు కదుపుతున్న విషయం మండలంలోని ప్రజలకు తెలియజేయాలని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ మమేకమై కృషిచేసి పార్టీని ఉన్నత స్థాయిలో ఉంచాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బిజెపి దే కావాలని వారు ఈ సందర్భంగా తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లారం క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, మండల ఉపాధ్యక్షులు దురిశెట్టి రవి,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు తెనుగు మల్లయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వడ్ల ఎల్లేశం, జెడ్పిటిసి కంటెస్టెంట్ కాండేట్ అల్లూరి, వార్డు మెంబర్ తల్వార్ సాయిలు, పారిపల్లి సంతోష్ కుమార్, మేదరి ప్రసాద్, బూత్ అధ్యక్షులు సున్నం రాజు, బొల్లు గణేష్, మహేష్, శ్రీకాంత్, కాశీరాం, ప్రశాంత్, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడే గోపాష్టమి గోమాత పూజతో సకల శుభాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి: విశ్వ హిందూ పరిషత్, దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలోనేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, ప్రఖండాలలో "గోపాష్టమి" వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహిం చనున్నారు. మన సస్కృతి, మన ధర్మం, మన గోమాత రక్షణే ధ్యేయ ంగా ఈ పవిత్ర వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మన సంస్కృతికి ప్రతీక అయిన గోమాతను పరిరక్షించడం మనందరి బాధ్యత. ఈ గోపాష్టమి సందర్భంగా ప్రతి ఒక్కరూ గోపూజలో పాల్గొని, గోమాతకు గ్రాసం తినిపించి తరిద్దాం. మన ధర్మాన్ని, సంప్రదాయాలను కాపాడుకుంటూ గోవంశ పరిరక్షణ కోసం దీక్ష పూనుదాం. నేడు నిర్వహించే ఈ గోపాష్టమి వేడుకలను విజయవంతం చేసి, మన సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుదాం.

నిజామాబాద్‌లో ఖాకీల పక్కా ప్లాన్ దొంగల ఆట కట్టించిన వైనం

ఇద్దరు నిందితుల అరెస్ట్.భారీగా బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:నిజామాబాద్ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పోలీసు యంత్రాగం మరోసారి తనదైన శైలిలో నిఘా ప్రతాపం చూపింది. నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న దొంగతనం కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయ డమే కాకుండా, వారి నుండి విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని సంచలనం సృష్టించారు.స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీగా ఉండే 80 క్వార్టర్స్ ప్రాంతంలో ఇటీవల కాలంలో దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐదవ టౌన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే నేడు నాగరం చౌరస్తా ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులు శ్రీకాంత్, ఫైసల్ ఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు .నిందితుల వద్ద నుండి నేరానికి సంబంధించిన ఆధారాలను పోలీసులు పక్కాగా రాబట్టారు. వారి వద్ద ఉన్న రెండు బంగారు చైన్లు, ఒక వెండి బ్రాస్‌లెట్ మరియు ఒక బంగారు ముక్కుపుడకను పోలీసులు పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు .అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు పూర్తి చేసినట్లు ఐదవ టౌన్ ఎస్ఐ సునీల్ తెలిపారు. నిందితులను స్థానిక న్యాయ స్థానంలో హాజరుపరిచి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్లు ఆయన వె వెల్లడించారు. తక్కువ వ్యవధిలోనే కేసును ఛేదించి, దొంగలను కటకటాల వెనక్కి పంపిన ఐదవ టౌన్ పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.80 క్వార్టర్స్ వంటి నివాస ప్రాంతాలలో జరిగే దొంగతనాలు ప్రజల్లో తీవ్ర భయాందోళనలను కలిగిస్తాయి. అయితే, పోలీసులు సకాలంలో స్పందించి నిందితులను పట్టుకోవడం వల్ల ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుంది.నాగరం చౌరస్తా వంటి కీలక ప్రాంతాలలో పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహించడం వల్లే నేరస్థులు చిక్కారు. ఇది పోలీసుల సమర్థవంతమైన గస్తీకి నిదర్శనం.సాధారణంగా ఇలాంటి చోరీలలో సొత్తు దొరకడం కష్టమవుతుంది. కానీ, నిందితుల నుండి బంగారు చైన్లు, వెండి బ్రాస్‌లెట్, ముక్కుపుడక వంటి విలువైన ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకోవడం పోలీసుల దర్యాప్తు పటిష్టతను తెలియజేస్తుంది.

భీమ్గల్ డంపింగ్ యార్డ్‌ను తక్షనమే తరలించాలి

ఏబీపీఎస్ జాతీయ అధ్యక్షుడు డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ తక్షణమే తరలించాలని ఏ బి పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డిమాండ్ ఈ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన అఖిల భారతీయ ప్రబోధ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఏబీపీఎస్ జాతీయ అధ్యక్షుడు ఎమ్మెస్సార్ ప్రబోధ సుమీర్. భీంగల్ మండల ఎబిపిఎస్ ఇంచార్జ్ అండ్ భీంగల్ బిజెపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ వెంకటేష్ మరియు ఇతర యువకులు సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు అనంతరం ఏబీపీఎస్ జాతీయ అధ్యక్షుడు ప్రబోధ సుమీర్ మాట్లాడుతూ.... భీంగల్ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ నిర్వహణ అక్కడ పేరుకు పోతున్న చెత్త దుర్వాసన పరిశుభ్రత వాతావరణం కారణంగా సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీపీలో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్య భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నాయి. విద్యను అభ్యసించాల్సిన బాలికలు అపరిశుభ్రత దుర్వాసన చెత్త పేరుకుపోవడం ఈగలు దోమలు ఇతర కాలుష్యంతో కూడిన వాతావరణం లో ఉండాల్సి రావడం అత్యంత ఆందోళన కరమని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన బాలికల విద్యాసంస్థ సమీపంలో ఇలాంటి పరిస్థితి కొనసాగడం విద్యార్థుల ఆరోగ్య హక్కులను సురక్షిత విద్యా వాతావరణానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. డంపింగ్ యార్డ్ పరిసరాల్లో సుమారు 260 నుంచి 300 వరకు వీధి కుక్కలు ఉన్నట్లు స్థానికుల ద్వారా సమాచారం,అందిందని,ఏబీపీఎస్,ప్రతినిధులు,తెలిపారు,అంతకుముందు,లెక్చరర్‌ను పిచ్చికుక్క కూడా కరిచినట్లు తెలిసింది అదే విద్యార్థులను కలిసే వరకు చూస్తారా చెత్తపై ఆధారపడి జీవిస్తున్న ఈ జంతువులు కూడా పోషకాహార సంబంధిత సమస్యలు అలర్జీలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు. కలెక్టర్. ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు విద్యాశాఖ అధికారులు మరియు కాలుష్య నియంత్రణ శాఖ ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని తక్షణమే పరిశీలించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని. సమస్య తీవ్రతను అధికారులు స్వయంగా వచ్చి పరిశీలించాలని కేజీబీవీ విద్యార్థుల వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

క్వారీలను శాశ్వతంగా మూసివేయాలి

ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ముప్పుగా మారిన క్వారీలు



భీంగల్ నవంబర్ 16 జనం సాక్షి:భీంగల్: భీంగల్ మండలం దేవన్‌పల్లి గ్రామ పరిధిలో కొనసాగుతున్న క్వారీలను శాశ్వతంగా మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. డిజైనర్ రాక్, జంబో రాక్ పేర్లతో క్వారీలను ఏర్పాటు చేసి భారీ స్థాయిలో గ్రానైట్ కోసం తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ తవ్వకాల వల్ల గ్రామంలో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.భీంగల్ టాకీస్ నుంచి గ్రామస్తులు ర్యాలీగా బయలుదేరి క్వారీలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజావాణి కార్యక్రమానికి చేరుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫిర్యాదు అందజేసి క్వారీలను శాశ్వతంగా మూసివేయాలని కోరారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. క్వారీల్లో భారీ స్థాయిలో తవ్వకాలు జరపడంతో ఏర్పడిన లోతైన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంటోందని, ఆ నీటిని క్వారీ నిర్వాహకులు మోటార్ల ద్వారా తోడి కాలువల్లోకి వదులుతున్నారని తెలిపారు. దీనివల్ల భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామ పరిసర ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో ఇలాంటి భారీ తవ్వకాలు భవిష్యత్తులో రైతులకు, గ్రామ ప్రజలకు మరిన్ని ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. క్వారీల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా గ్రామస్తులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా గ్రానైట్ రవాణా కోసం భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించడంతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, క్వారీల్లో చేపడుతున్న భారీ పేలుళ్ల కారణంగా సమీపంలోని ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. పేలుళ్ల శబ్దాలు, వాహనాల రాకపోకలు, దుమ్ము ధూళితో ప్రజలు ప్రశాంతంగా జీవించ లేని పరిస్థితి నెలకొందని వాపోయారు.క్వారీలపై సమగ్ర విచారణ చేపట్టాలి దేవన్‌పల్లి గ్రామ పరిసరాల్లోని క్వారీలకు మంజూరైన అనుమతులు, పర్యావరణ అనుమతులు, పేలుళ్ల నిర్వహణ, భూగర్భ జలాల వినియోగం, తవ్వకాల పరిమితులపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాల పరిరక్షణ దృష్ట్యా దేవన్‌పల్లి గ్రామ పరిధిలోని క్వారీలను శాశ్వతంగా మూసివేయాలని స్పష్టం చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే క్వారీలు మూసివేసే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

ప్రజా సేవ కొరకే రాజకీయాల్లోకి వచ్చాను

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



లింగంపేట్ నవంబర్ 16(జనం సాక్షి) ప్రజాసేవకు చేయడానికి తను రాజకీయాల్లోకి వచ్చాననివారి రుణం తీర్చుకోవడానికి రాజకీయాల్లో ఉన్నానని తాను తప్పకుండా ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటామని అన్నారు, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహన్రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జివన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన చెయుత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మట్టి వాసన తెలిసిన తెలిసిన వ్యక్తినని అన్నారు తాను అసెంబ్లీలో మైక్ పట్టి ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం గురించి గర్జించి మాట్లాడినట్టు తెలిపారు, గత పాలకులు అభివృద్ధి చేయాలని అన్నారు తాను ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో, మంత్రి సీతక్కతో పలుమార్లు చర్చించి అత్యధికంగా నిధులు తీసుకువచ్చా అని అన్నారు . ఎల్లారెడ్డిలో గతంలో బస్టాండు లేక ఎంతో ప్రజలు ఇబ్బంది పడేవారని తాను ఎల్లారెడ్డి బస్టాండ్ ను ఎంతో అందంగా ఎయిర్పోర్ట్ వలె తీర్చి దిగినట్లు తెలిపారు, అలాగే ప్రతి గ్రామంలో మహిళా సంఘాల కొరకు ఐకేపీ భవనాలు నిర్మిస్తున్నామన్నారు, అలాగే ప్రతి గ్రామంలో బతుకమ్మ వేయడానికి చెరువులకు, కుంటాలకు బతుకమ్మ మెట్లు కట్టిస్తున్నామన్నారు ఇందుకుగాను కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తుందని అన్నారు. అలాగే నవంబర్ 19 నుండి ఇంద్రమ్మ బీమా ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని అన్నారు, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇప్పటికీ పలుమార్లు జాబ్ మేళాలు పెట్టించి 4,000 మంది యువతకు ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు అలాగే కరోనా సమయంలో ప్రతి ఊర్లో తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆక్సిజన్ సిలిండర్లు కరోనాకు అవసరమైన మందులు పంపిణీ చేశానని అన్నారు అలాగే శెట్పల్లి సంగారెడ్డి శివారులో గల 674 సర్వే నంబర్లో సమస్య ఉన్న భూమిని దానిని పరిష్కరించి 120 మంది రైతులకు లబ్ధి చేకూరేల దాన్ని పరిష్కారం చేసినట్టు తెలిపారు రైతుల 80 సంవత్సరాల కల నెరవేరిందని ఆయన గుర్తు చేశారు తెలంగాణలో అంజనేయస్వామి గుడి లేని ఊరు లేదు, అలాగే ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని అన్నారు నియోజకవర్గం లో ఇప్పటికే 6 ఇండ్లు ఇచ్చామని త్వరలోనే మరిన్ని తీసుకొస్తామన్నారు కుమార్ గా 27 కోట్లతో అన్ని పాఠశాలను రిపేరు చేస్తున్న అన్నారు మోతే గ్రామం దగ్గర రెండు వందల కోట్ల రూపాయలతో స్కూలును నిర్మిస్తున్నామని బడుగు బలహీన వర్గాల వారికి ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు తాను గతంలో ప్రతిపక్షంలో ఉండగా ఎంతోమంది చెప్పిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు అనంతరం లింగంపేట్ నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి తదితర మండలాలకు సంబంధించిన నూతన వితంతువు ఒంటరి మహిళ గీత కార్మికుల పింఛన్లను ఆయన పంపించేశారు, అంతముందు లింగంపల్లి కుర్దు ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థలు కలిగిస్తున్న హని గురించి నాటిక ప్రదర్శన చేశారు, అలాగే కామారెడ్డికి చెందిన జన చైతన్య కళాబృందానికి లక్ష రూపాయల విరాళాన్ని ఆయన అందించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో , ఏఎంసీ చైర్మన్ రజిత, పిఏసిఎస్ చైర్మన్ లు నారగౌడ్, నాగరాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తాసిల్దార్ సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిరాం యాదవ్, మలహరి సర్పంచుల పూర్ణ అధ్యక్షులు సక్రనాయక్ ఉపసర్పంచ్ అధ్యక్షులు మన బాలయ్య ఉపసర్పంచలపురం నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచ్లు చైర్మన్లు డైరెక్టర్లు నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమల్లారెడ్డి సొసైటీ చైర్మన్‌గా ఇటిక్యాల సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



భిక్కనూరు నవంబర్ 16 (జనంసాక్షి):భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఇటిక్యాల సురేందర్ రెడ్డి ఆయనతో పాటు 12 మంది నూతన డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా నూతన చైర్మన్ ఇటిక్యాల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళల సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళలు అన్ని రంగాల్లో రాణించి. ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు.ఇందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణంపథకం ద్వారా అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కలను సాకారం చేసేదిశగా గృహ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈసందర్భంగా అర్హులైన నూతన ఆసరా పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను షబ్బీర్ అలీ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం నూతన భవనానికి భూమిపూజ నిర్వహించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు ఇలియాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామేశ్వరపల్లి, సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ తిరుపతి భీమిరెడ్డి, భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మండల రెవెన్యూ అధికారి సునీత, మండల పంచాయతీ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం సాయిలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంద రాజమణి, గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్, ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, వివిధ గ్రామాల పంచాయతీ, రెవెన్యూ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ 'ప్రజావాణి'కి విశేష స్పందన

నేడు 43 ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం విజయవంతమైంది. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. బాధితుల సమస్యలను సానుకూలంగా విని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బాధితులు తమ సమస్యలను నేరుగా సీపీ ముందుంచారు. ఈ సందర్భంగా మొత్తం 43 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. వచ్చిన ప్రతి అర్జీపై సీపీ ప్రత్యేక దృష్టి సారించి, తక్షణ పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్హెలు, సీఐలతో ఫోన్ ద్వారా స్వయంగా మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించి, చట్టప్రకారం పారదర్శకంగా త్వరితగతిన న్యా యం చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరిం త చేరువవుతున్న పోలీస్ శాఖఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయాందోళ నలకు గురికావాల్సిన అవసరం లేదని, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు ఆశ్రయించకుండా స్వచ్ఛందంగా పోలీసు సేలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకునేలా అండగా నిలవడమే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ప్రతి సోమవారం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యమని సీపీ పేర్కొన్నారు.

బ్రహ్మసూత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు

శివ నామస్మరణతో మార్మోగిన శివాలయం



గంభీరావుపేట నవంబర్ 15 జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయం పక్కన ఉన్న బ్రహ్మసూత్ర శివాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా పురోహితులు పార్థసారథి రాజ్ పంతులు, శివ శుక్ల పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సాహెబ్ గారి దేవదాస్, మెదక్ శ్రీనివాస్, కలకుంట్ల కిషన్ రావు, స్వామి గౌడ్, రాజు గౌడ్‌తో పాటు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ కవిత



ఇందల్వాయి నవంబర్ 16 జనం సాక్షి: ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి మండలంలోని దేవిగాడ్ తాండాకు చెందిన మాజీ సర్పంచ్ అంబ ర్ సింగ్ రాథోడ్, దేవి ఘాట్ ఆలయ పూజారి పూజారుల సంఘం అధ్యక్షులు శివరాం మహారాజ్ వాళ్ళ అమ్మ ఇటీవల అనారోగ్య రీత్యా మరణించిన విష యం తెలుసుకున్న టిఆర్ఎస్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు, కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఇన్చార్జి అండగా ఉండాలని ఆదేశించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని జోష్యం చెప్పారు, రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మ రథం పట్టాలని విజ్ఞప్తి చేశారు, కార్యకర్తలు ఒక సంవత్సరం పాటు ఓపిక పట్టాలని హితవు పలికారు, ఇందల్వాయి మండలంలోని దేవిగాడ్ తండాలోని వివిధ కుటుంబాలను ఆమె ఈ సందర్భంగా పరామర్శించారు,ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

కాటేపల్లి తాండాలో చౌక ధరల దుకాణాన్ని ప్రారంభం

గ్రామస్తుల సౌకర్యార్థమే చౌక ధరల దుకాణం: తహశీల్దార్



పెద్ద కొడప్గల్ నవంబర్ 16 (జనంసాక్షి): మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో సోమవారం చౌక ధరల దుకాణాన్ని తహశీల్దార్ రాజశేఖర్ సర్పంచ్ రవీందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాటేపల్లి తాండ ప్రజల సౌకర్యార్థం ఈ కొత్త చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాండ ప్రజలు రేషన్ సరుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే సులభంగా పొందవచ్చని తెలిపారు. చౌక ధరల దుకాణం ఏర్పాటుకు సౌకర్యం కల్పించిన పాండు నాయక్ ను అభినందించారు. తదనంతరం తాండవాసులు తహశీల్దార్ రాజశేఖర్ ను కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్ పటేల్, పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్, జిపిఓ రాములు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వినోద్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శామప్ప పటేల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ మంజూరుతో లబ్ధిదారుల ఆనందోత్సవాలు

లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందించిన ఎమ్మెల్యే



ఆర్మూర్,నవంబర్ 16(జనంసాక్షి): గత కొన్ని ఏండ్లుగా ఎదురుచూస్తున్న చేయూత పింఛన్ లబ్ధి చేకూరడంతో పంపిణీ చేస్తున్న వేళ లబ్ధిదారులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో ఆనందోత్సాహాలను పంచుకున్నారు.ఆలూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మార్వో రమేష్, అధికారుల ఆధ్వర్యంలో చేయూత పింఛన్ల పత్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.గ్రామాలలో ఎదురుచూస్తున్న ఆడబిడ్డల కళ నెరవేరడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల,వృద్ధాప్య పింఛన్లు సైతం ప్రభుత్వంతో కొట్లాడి సాధిస్తామన్నారు.గ్రామాలలో యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి,మత్తు పదార్థాలపై అధికార యంత్రాంగం ఉక్కు పాదం మోపాలన్నారు.చేయూరీత పింఛన్ మంజూరు పట్ల లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలూర్ గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్,ఆలూర్ మండల గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో లక్ష్మణ్ రెడ్డి,సెక్రెటరీలు, అధికారులు, లబ్ధిదారులు ఉన్నారు

చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పైడి రాకేష్ రెడ్డి



నందిపేట్ నవంబర్ 16 జనం సాక్షి:నిజామాబాద్ జిల్లా నందిపేట డొంకేశ్వర్ మండలాలలో సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పర్యటించి నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ముందుగా డొంకేశ్వర్ మండలంలో పంపిణీ అనంతరం నందిపేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు అయ్యేందుకు నా వంతు కృషి చేశానని, ఒంటరి మహిళల పెన్షన్ కొరకు 22 సార్లు ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాయడం జరిగిందని, పేదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఆర్మూర్ ప్రజల పక్షాన పేదోడి గొంతుకనై నిలదీసేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు, బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో స్వాములకు నిత్యాన్నదానం



ఆర్మూర్,నవంబర్ 16 (జనంసాక్షి):ఆర్మూర్ పట్టణంలోని సిద్దుల గుట్ట ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య పూజ, స్వాములకు నిత్య అన్నదానం మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.41 రోజులపాటు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం కార్యక్రమ మొదటిరోజును అయ్యప్ప ఆలయ నిర్మాణ కర్త, అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రారంభించారు.నిత్య అన్నదానానికి,వస్తు,ధన,ధాన్య రూపేనా ముందుకు వస్తున్న దాతలను అభినందించారు.మొదటి రోజున ప్రారంభించిన అన్నదాన ప్రసాదానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా సిద్దులగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన మన కొండూరు రవిని, డైరెక్టర్ చరణ్ రెడ్డిని చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,పూజారి నాగేష్ శర్మ, మణికంఠ సేవా సమితి సభ్యులు సత్కరించారు.

జిల్లా మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్న బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:జిల్లా మున్నూరు కాపుల అభ్యున్నతికి, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ అన్నారు. సోమవారం పంచముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మిద్దె రవికుమార్, దారం పోతన్న, కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని భవనంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. సంఘ సభ్యులు జగన్మోహన్ పటేల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్‌లి మాట్లాడుతూ.. పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలరని, ప్రతి ఒక్కరు ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కాపులంతా ఎలాంటి భేషజాలకు పోకుండా ఒకరికొకరు సహాయ సహకారం అందించుకున్నపుడే కులం అభివృద్ధి చెందుతుందన్నారు.పంచముఖి మున్నూరు కాపు సంఘంలో వంద మందికి పైగా సభ్యులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండడం తనను ఆకర్షించిందన్నారు. పంచముఖి మున్నూరు సంఘంతో పాటు, అన్ని సంఘాల అభివృద్ధిని తాను ఆకాంక్షిస్తున్ననన్నారు. అధ్యక్ష,కార్యదర్శులు,కోశాధికారి మిద్దె రవికుమార్, దారం పోతున్న, కర్క రమేష్ లు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి కోసం మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ ను సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘం గురించి తనకు ముందే తెలుసని, అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఐక్యతతో ఉండటం అభినందనీయం అని చెప్పడంతో పాటు సంఘంలో సభ్యత్వం తీసుకున్నందుకు ఆయనకు సాదర స్వాగతంతో పాటు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కర్క రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ముఖ్య సలహాదారులు హరిదాస్ సాయి రెడ్డి, వైసాక్షి సంతోష్, ఉపాధ్యక్షులుముకుందం శ్రీనివాస్, పెద్ద కాపులు ధర్మేందర్, జగదీష్,మారుతి, సహాయ కార్యదర్శి రఘునందన్, ప్రచార కార్యదర్శి సంతోష్, కార్యవర్గ సభ్యులు ఆకుల తిరుమల్, బొబ్బిలి కిషన్,రవీందర్, శివకుమార్, పంచముఖి మునూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాలల ప్రజావాణికి అనూహ్య స్పందన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్16 జనం సాక్షి: బాలల హక్కుల వారోత్సవం ను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన బాలల ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్నారులు విద్య, వైద్యం, రవాణా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, ఇతర సంబంధిత శాఖల అధికారులకు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు అందజేశారు. బాలలకు సంబంధించిన 18 ఫిర్యాదులు అందగా, వాటిలో చాలా వరకు అర్జీలను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అప్పటికప్పుడే పరిష్కరించారు. బాలలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ప్రజావాణి కాన్ఫరెన్స్ హాల్ లో చిన్నారుల కోసం ప్రత్యేక డెస్క్ లను ఏర్పాటు చేసి, వారి నుండి వినతులు స్వీకరించేలా అధికారులను నియమించారు.ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, విద్యా సదుపాయాలను బాలలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాల్య వివాహాల నిరోధానికి అంకిత భావంతో కృషి చేయాలని, బడి ఈడు బాలలందరూ విద్యను అభ్యసించేలా చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భుజంగరావు, రాజా గౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జోష్న తదితరులు పాల్గొన్నారు.

భూషణరావుపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



కథలాపూర్ నవంబర్ 16 (జనం సాక్షి)కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో షేర్ ఎన్జీవో- జే ఆర్ సి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రి (స్పోర్ట్స్ కిట్స్) పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ (సి డబ్ల్యూ పి సి) ఏర్పాటు చేయడం జరిగింది. భూషణరావుపేట గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా ప్రకటించేందుకు అవసరమైన ప్రాథమిక కార్యాచరణను ప్రారంభించాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) సభ్యులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, డి సి పి యు యూనిట్, సఖి కేంద్రం, చైల్డ్‌లైన్ బృందం, ఎమ్మార్వో, ఆర్ ఐ పోలీస్ శాఖ అధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.షేర్ జె ఆర్ సి కో ఆర్డినేటర్ భూమేష్ టీం మౌనిక లత, నీరజ, జ్యోతి పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నిర్మూలన, బాలల విద్య, ఆరోగ్యం మరియు క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. బాల్యవివాహాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో బాల్యవివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలల భవిష్యత్తుకు భరోసా కల్పించడం, వారి హక్కులను కాపాడటం, బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా షేర్ ఎన్జీవో--జేఆర్ సి తన కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించి విగ్రహానికి గౌరవం కల్పించాలి

కరీంనగర్ టౌన్, నవంబర్ 16, (జనంసాక్షి)
కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడంపై పలువురు నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల అంబేద్కర్ ఆశయాలను విశ్వసించే ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడి విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ స్పందించి అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు



చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించాలని కోరారు. భవిష్యత్తులో విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టి, విగ్రహానికి తగిన గౌరవం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల నారాయణ, జిల్లా కార్యదర్శి కొత్తూరి ఉపేందర్, సీనియర్ నాయకులు వడ్లూరి రాజన్న, 15వ డివిజన్ అధ్యక్షులు బెజ్జంకి సంపత్, నాయకులు ఎలుగందుల మహి తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్ లో బోర్వెల్ ప్రారంభం

సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :
గత కొంతకాలంగా శాంతినగర్ కాలనీ వాసులకు మంచినీటి ఇబ్బందులు అధిగమించేందుకుగాను సోమవారం ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు శాంతినగర్ లో లక్ష రూపాయలతో నూతన బోర్వెల్ను పునరుద్ధరించారు. ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్,ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శాంతినగర్ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. శాంతినగర్ వాసుల కల నెరవేరిందని,ట్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు భాకం సాయికిరణ్ యాదవ్ తో పాటు,ఉట్ల వర ప్రదీప్ ను శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి హేమన్ రాజు,అరెపల్లి కిరణ్,కోట శంకర్, న్యాతరి శంకర్,కోట రాకేష్ మహిళలు పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావుకు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కమిషనర్ రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

రెండవ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :
రెండో వార్డులో నూతనంగా నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్ గాజుల రాజమల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సి సి రోడ్డు నిర్మాణంతో గుడి మిట్టపల్లి ప్రజల కల నెరవే ర నుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిమిట్ట పల్లి రెండవ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.





సీపీఎస్ రద్దు హామీ అమలుకే సామూహిక సెలవు

◆నిజామాబాద్‌లో భారీ 'ధర్మ దీక్ష' ◆అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ◆ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు ◆మేనిఫెస్టో హామీ ఇచ్చి మూడేళ్లు పూర్తి పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఆందోళన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 16 జనం సాక్షి:
అధికారంలోకి వస్తే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి మూడేళ్లు పూర్తయిన అమలుకు నోచు కోలేదన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు కదంతొక్కుతు ఇచ్చిన మాటను ప్రభుత్వానికి గుర్తుచేస్తూ, సీపీఎస్ విధానానికి వ్యతిరేకం గానేడు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ 'ధర్మ దీక్ష' నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కత్రి విక్రమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ అన్ని డిపార్ట్‌మెంట్లు, క్యాడర్లు, హోదాలకు అతీతంగా ఏకతాటిపై నిలిచి అత్యవసర సేవలు మినహా 'సామూహిక సెలవు' (మాస్ క్యాజువల్ లీవ్) పెట్టి ధర్మ దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాత కలెక్టర్ వద్ద గల ధర్నా చౌక్ వేదికగా ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టానున్నట్లు ఆయన తెలిపారు.

మూడేళ్లు ఓపిక పట్టాం. ఇక ఉద్యమమే
2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ 17 న కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దుపై స్పష్టమైన హామీ ఇచ్చిందని విక్రమ్ సింగ్ గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ల అయిన ఊసెత్తక పోవడంతో పాటు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఎంతో సంయమనంతో ఎదురు చూశామని, సరిగ్గా మేని ఫెస్టో విడుదల చేసి మూడేళ్లు నిండిన తరుణంలో 'దయచేసి మా విజ్ఞప్తిని అమలు చేయండి' అంటూ ఈ నిరసనకు దిగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 1.50 లక్షలకు పైగా ఉద్యోగులు సెలవు దరఖాస్తులు సమర్పించారని ఆయన తెలిపారు.

సీపీఎస్‌తో తీవ్ర నష్టాలు, ఓపీఎస్‌తోనే భద్రత
ఈ సందర్భంగా సీపీఎస్ విధానంలోని లోపాలను, పాత పెన్షన్ విధానంలోని ప్రయోజనాలను ఆయన బేరీజు వేసి చూపారు.ఉద్యోగి వేతనం నుంచి 10 శాతం ప్రాన్ ఖాతాకు, 1.5 శాతం ఈహెచ్ఎస్‌కు కలిపి మొత్తం 11.5 శాతం కోత విధిస్తున్నా కనీస పెన్షన్ గ్యారెంటీ లేదు. ఉద్యోగుల భవిష్యత్తును షేర్ మార్కెట్ ఒడిదుడుకులకు వదిలేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రిటైర్ అయిన 5 వేల మందికి పైగా ఉద్యోగులకు నెలకు కనీసం రూ.5,000 కూడా రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రిటైర్మెంట్ తర్వాత 'పెన్షనర్ ఐడీ' లేక హెల్త్ కార్డుల ద్వారా వైద్యం అందడం లేదు. డీఏ బకాయిలను సైతం ఓపీఎస్ ఉద్యోగుల జీపీఎఫ్‌లకే పరిమితం చేసి సీపీఎస్ ఉద్యోగులకు అన్యాయం చేశారని మండిపడ్డారు.ఓపీఎస్ లాభాలు: ఉద్యోగి పదవీ విరమణ నాటి చివరి వేతనంలో సగం (50%) కనీస పెన్షన్‌గా జీవితాంతం లభిస్తుంది. కాలానుగుణంగా పెరిగే డీఏ, పీఆర్సీ ప్రయోజనాలతో పాటు జీపీఎఫ్ పొదుపు, రిటైర్మెంట్ తర్వాత పూర్తిస్థాయి వైద్య భద్రత, వృద్ధాప్యంలో ఆత్మగౌరవంతో కూడిన సామాజిక భద్రత కలుగుతుందని తెలిపారు.నిజామాబాద్ జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి తమ ఆకాంక్షను గట్టిగా చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.

భీమ్ గల్ మండలం దేవనపల్లి గ్రామంలో
క్వారీని వెంటనే బంద్ చేయాలి

గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు

భీంగల్ నవంబర్ 16 జనంసాక్షి
భీమ్ గల్ మండలం దేవనపల్లి గ్రామంలో క్వారీని వెంటనే బంద్ చేయాలనీ గ్రామస్తులు జంగిల్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.అనంతరం మాజీ ఎంపిటిసి ఆరే రవీందర్ మాట్లాడుతూ దేవనపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాలకు లీస్ తీసుకుని గత 20



సంవత్సరాలుగా క్వారీ కొనసాగుతుంది ఇప్పుడు క్వారీ కొనసాగితే గ్రామంలో తీవ్ర నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉంది క్వారీ లో పెట్టే బాంబుల వల్ల ఇల్లు ధ్వంసం అవుతున్నాయి అంతేకాకుండా నీరు కలుషితం అవుతుంది చాలామందికి చిన్న వయసులోనే కిడ్నీ సమస్య ఏర్పడుతుంది క్వారీ వల్ల బోర్లని ఎండిపోతున్నాయి క్వారీ వల్ల వచ్చే కాలుష్యం వల్ల పంటలన్నీ ఎండిపోతున్నాయి క్వారీ బంద్ చేయాలని యజమానులను అడుగుతే చంపేస్తామని బెదిరిస్తున్నారు ఎన్నిసార్లు పై ఆఫీసర్లకు చెప్పినా క్వారీని తొలగించడం లేదు ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్న క్వారీ నీ తొందరగా తొలగించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న దేవనపల్లి గ్రామ ప్రజలు. కార్యక్రమంలో సర్పంచ్. మాజీ ఎంపిటిసి అరె రవీందర్. ఉపసర్పంచ్. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుస్మిత ఆత్మహత్యకు నిరసనగా కొవ్వొత్తులతో నివాళి


నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ డిమాండ్

చిగురుమామిడి నవంబర్ 16(జనంసాక్షి):
మహబూబాబాద్ జిల్లా నడివాడ గ్రామానికి చెందిన సుస్మిత ఆత్మహత్యకు నిరసనగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి), ఎంఎస్ఎఫ్ (మాదిగ విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రురాలైన సుస్మిత, పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ లేదా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే ఉన్నత లక్ష్యంతో శిక్షణ తీసుకుంటున్న క్రమంలో, అనిల్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో దగ్గరై పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని తెలిపారు. తీరా పెళ్లి సమయానికి కులం తక్కువ (మాదిగ) అనే కారణంతో నిరాకరించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుస్మిత ఆత్మ హత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.
ఆధునిక సమాజం లోనూ కుల వివక్ష కారణం గా ఒక నిండు ప్రాణం బలి కావడం దారు ణమని అన్నారు.
సుస్మిత మృతిపై ప్రభుత్వం తక్షణ మే సమగ్ర వి చారణ జరిపిం చి, ఆమె ఆత్మహత్యకు కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తిప్పారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సభ్యులు కండె అజయ్, మేకల మహేష్, మైలారపు సునీల్, ఎంఎస్ఎఫ్ సభ్యులు మేకల మధు, గడ్డం నందు, కండె సాయి, చెంచల రవి, చెంచల జగత్, అందే సాగర్, చెంచల ప్రభాకర్, కలువల నేతాజీ, గడ్డం అభి, గదేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి ప్రజా సమస్యలపై బీజేపీ నిరాహార దీక్ష

అధికారులు స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం : దోనికెల నవీన్..



మెట్‌పల్లి నవంబర్ 16, జనంసాక్షి:
పట్టణంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దోనికెల నవీన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. నూతన బస్టాండ్ నిర్మాణం, సమీకృత కూరగాయల మార్కెట్ పనుల ప్రారంభం, అమృత్-2 పథకం కింద చెరువు సుందరీకరణ పనులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అలాగే పాత బస్టాండ్, ఆర్టీసీ డిపో, ఆరపేట చౌరస్తా వద్ద బస్సు షెల్టర్లు, ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరారు. చెరువు అభివృద్ధి పనుల్లో నిధుల ఖర్చుపై అనుమానాలు ఉన్నాయని ఆరోపిస్తూ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని దోనికెల నవీన్ హెచ్చరించారు.ఈ దీక్షకు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, పూదరి అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, డాక్టర్ గంగసాగర్ తదితరులు సంఘీభావం తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జుంగుల అనిల్ గౌడ్ బత్తుల జగదీష్ కలికోట శ్రీకాంత్ మెట్పల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్ బొడ్ల వసుధ నాగేష్ కోయల్ కార్ ప్రవంతి లింగేశ్వర్ పూడికారపు దివ్య కిషోర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు లోలపూ అనిల్ కొయ్యల లక్ష్మణ్ గుంటుక హనుమాన్లు భోగ దత్తు ఐటీ సెల్ కన్వీనర్ పాస్ కంటి శ్రీనివాస్ తిరుసుల్లా అర్జున్ కిషన్ మోర్చా అధ్యక్షులు బొడ్ల అనిల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు సంకు ప్రసాద్ సుంకే అశోక్ కళాలి రాజిరెడ్డి శంభోజి శ్రీధర్ ఆచారి గుండు మోహన్ గుండు ప్రభాకర్ దండిగా నరసయ్య రఘుపతి మొగిలి పాక హరికృష్ణ బిజెపి పట్టణ మహిళా నాయకురాలు గొంగళ్ల రజిని వంగ లాస్య మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు రాజా గౌడ్ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

సిరికొండ నవంబర్ 16 (జనం సాక్షి):
నేటి బాలలే రేపటి భారత నిర్మాతలని జిల్లా మాజీ విద్యాధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ అన్నారు.భారతదేశ తొలి ప్రధాని,నవ భారత నిర్మాత,భారత రత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 137వ జయంతి, బాలల దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా మాజీ విద్యాధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి కలను గౌరవిస్తూ, జ్ఞానం, మానవీయ విలువలు, ఆత్మవిశ్వాసంతో కూడిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నదే ఉపాధ్యాయుల లక్ష్యమని తెలిపారు. చిన్నారులకు రెక్కలు తొడిగి, వారి విజయాలతో లోకమంతా వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి ఓపికతో విద్యాబుద్దులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామీణ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడమైనది.

విద్యార్థులను అలరించిన మ్యాజిక్ షో



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ సూచనల మేరకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలోని సింగరేణి కాలరీస్ హైస్కూల్, సెక్టార్-2లో ప్రత్యేక మ్యాజిక్ షో కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు, వెంట్రిలాక్విస్ట్ మ్యాజిక్ రాజా, 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ప్రముఖ మెజీషియన్ శశి అద్భుతమైన ఇంద్రజాల ప్రదర్శనలు, మాట్లాడే బొమ్మల విన్యాసాలతో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నారు. వారి వినూత్న ప్రదర్శనలు విద్యార్థులను ఆశ్చర్యపరచడంతో పాటు ఆనందోత్సాహాల్లో ముంచెత్తాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డిమల్ల తిరుపతి, పాటశాల కారెస్పాండెంట్ ఆర్‌జీ-1 హాజరయ్యారు.ఈ సందర్భంగా రెడ్డిమల్ల తిరుపతి, పాటశాల కారెస్పాండెంట్ మాట్లాడుతూ, చదువుతో పాటు సృజనాత్మకత, నైపుణ్యాలు, నూతన విషయాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల సంతోషం, సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని బాలల దినోత్సవం సందర్భంగా ఇలాంటి వినోదాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెడ్‌మిస్ట్రెస్ ఆర్. విక్టోరియా, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ల చొరవతో స్మశాన వాటిక బోర్వెల్ పునరుద్ధరణ

బోర్వెల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :
గత కొంతకాలంగా మున్సిపల్ పరిధిలోని 6,7 వార్డులలో గల స్మశాన వాటిక బోర్వెల్ గత కొంతకాలంగా పనిచేయక పోవడంతో, స్మశాన వాటిక వద్ద స్నానాలకు,ఇతర అవసరాలకు నీటి కొరత ఏర్పడడంతో,ఆరు ఏడవ వార్డు ప్రజలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్,ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ లను రెండు బోర్వెలను పునరుద్ధరించాలని ఆదేశించగా, వెంటనే స్పందించి బోర్వెల్ పునరుద్ధరించారు.పునరుద్ధరించిన బోర్వెల్ ను సోమవారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్,బాకం సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయ రమణారావు సుల్తానాబాద్ మున్సిపల్ను సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలతో నిరంతర అభివృద్ధి ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో ఏ అభివృద్ధి పని అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తున్నందుకు ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజులలో ఆరు ఏడు వార్డులలో ఇంకా అపరిస్మృతంగా ఉన్నటు వంటి సమస్యలను పరిష్కారం చేస్తామని వారు స్పష్టం చేశారు.రెండు లక్షల రూపాయలతో రెండు బోర్వెల్ లను పునరుద్ధరిస్తున్నట్లు,ఎస్సీ స్మశాన వాటిక బోర్వెల్ కు లక్ష రూపాయలు,శాంతినగర్ బోర్వెల్ కు లక్ష రూపాయలు,రెండు లక్షల రూపాయలతో రెండు బోర్వెల్లను పునరుద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. శాంతినగర్ లో బోర్వెల్ పునరుద్ధరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు న్యాతరి ప్రభాకర్,ఆరేపల్లి ఇల్లారావు,న్యాతరి శ్రీనివాస్,న్యాతరి దేవేందర్ కుమార్,ఆరేపల్లి హేమన్ రాజ్,న్యాతరి దుర్గయ్య,తాల్లపల్లి ఎల్లయ్య, మహంకాళి శంకరయ్యతోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



శివాలయం వద్ద కోతుల బెడద

పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలు..

పెద్ద కొడపగల్ నవంబర్ 16 (జనంసాక్షి):
మండలంలోని కాటేపల్లి గ్రామ శివాలయం వద్ద కోతుల బెడద అధికమైంది. కార్తీక మాసం ప్రారంభం కావడంతో భక్తులు శివయ్యను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. కానీ కోతులు పూజ జరుపుకొనివ్వకుండా గుంపులు గుంపులుగా రావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. అదేవిధంగా శివాలయం ఆవరణలో, పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు పెరగడంతో దర్శనానికి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల బెడదను, పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రాజ్ కోటి కి సన్మానం

గన్నేరువరం, నవంబర్ 16 (జనంసాక్షి):
జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సోమవారం గన్నేరువరం మండల కేంద్రంలో జనంసాక్షి సీనియర్ జర్నలిస్ట్ బుర్ర రాజ్ కోటి గౌడ్ నివాసంలో మానేరు బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ బుర్ర రాజ్ కోటి గౌడ్ ను శాలువాతో సన్మానించి, పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రికలు, జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టులకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు



సదాశివనగర్, నవంబర్ 16 (జనంసాక్షి):
సదాశివనగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఏడు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు.వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల్లో ఎలక్ట్రికల్ శాఖకు ఒకటి, పోలీస్ శాఖకు ఒకటి, రెవెన్యూ శాఖకు ఒకటి, పంచాయతీరాజ్ శాఖకు మూడు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒక ఫిర్యాదు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.